# సాంఘిక శాస్త్రం పేపర్ –I

సమయం – 2 గం. 45 ని.లు  మార్కులు – 40

## విభాగం – I 7×1 =7

1) వివిధ దేశాల అభివృద్ధిని పోల్చడానికి ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి?

2) డెల్టా ప్రాంతాలు వ్యవసాయపరంగా ఎందుకు అభివృద్ధి చెందాయి?

3) కింది పట్టికను పరిశీలించి, ప్రశ్నకు జవాబును రాయండి.

| సాంప్రదాయ భారతీయ కాలాలు | | |
|---|---|---|
| ఋతువులు | తెలుగు నెలలు (చాంద్రమాన సంవత్సరం) | ఇంగ్లిషు నెలలు (సూర్యమాన సంవత్సరం) |
| వసంతం | చైత్రం – వైశాఖం | మార్చి – ఏప్రిల్ |
| గ్రీష్మం | జ్యేష్ఠం – ఆషాఢం | మే – జూన్ |
| వర్ష | శ్రావణం – భాద్రపదం | జూలై – ఆగష్టు |
| శరత్ | ఆశ్వీయుజం – కార్తీకం | సెప్టెంబర్ – అక్టోబర్ |
| హేమంతం | మార్గశిరం – పుష్యం | నవంబర్ – డిసెంబర్ |
| శిశిరం | మాఘం – ఫాల్గుణం | జనవరి – ఫిబ్రవరి |

ప్రశ్న: భారత దేశంలో ఏయే నెలల్లో వర్షం సంభవిస్తుంది?

4) ఒక గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేయడానికి నీవు సూచించే నాలుగు నిషేధాలు ఏవి?

5) వలస వచ్చిన వ్యక్తిని మనం ఎలా గుర్తించవచ్చు?

6) పోషకాహారంలో ఏమేం ఉండాలి?

7) హిమాచల్ ప్రదేశ్‌లో లింగవివక్ష ఎందుకు తక్కువగా ఉంది?

## విభాగం – II 6×2 = 12

8) పెద్ద రైతులకు, చిన్న రైతులకు మధ్య గల తేడాలు ఏమిటి?

9) సేంద్రీయ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణకు ఏవిధంగా తోడ్పడుతుంది?

10) నివాస ప్రాంతాలు ఎందుకు మారతాయో వివరించండి.

11) కింది సమాచార పట్టికను పరిశీలించి, విశ్లేషిస్తూ ఒక పేరా రాయండి.

www.sakshieducation.com

| రాష్ట్రం | శిశుమరణాలు (వెయ్యికి – 2006) | అక్షరాస్యత శాతం (2011) | బడికి హాజరవుతున్న పిల్లల శాతం |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

12) మానవుడు ఏ విధంగా భూమి వేడెక్కడానికి బాధ్యుడవుతున్నాడు?

13) పర్యావరణ సమస్యలను అధిగమించి అభివృద్ధిని సాధించేందుకుగాను నీవు ఏ చర్యలను సూచిస్తావు?

విభాగం – III 4×4 =16

14)

a) ఒక వస్తువును గానీ, సేవను గానీ ఉత్పత్తి చేయడానికి ఉత్పత్తిదారునికి కావలసిన ఉత్పత్తికారకాలను పేర్కొని వర్ణించండి.

(or)

b) ఈశాన్య రాష్ట్రాల్లో జనసాంద్రత తక్కువగా ఉండటానికి కారణాలు తెలపండి.

15)

a) హిమాలయాలలోని వివిధ శ్రేణుల గురించి వివరించండి.

(or)

b) అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల చదువుకు తల్లిదండ్రులు తక్కువ ప్రాధాన్యత ఎందుకు ఇస్తారు? చర్చించండి.

16)

a) గ్రాఫ్ ఆధారంగా కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలివ్వండి.




www.sakshieducation.com

ఎ. దేశంలో సంపన్నులైన 25 శాతం మంది ప్రజలు సగటున రోజుకు ఎన్ని కేలరీలు తీసుకుంటున్నారు?

బి. అతి తక్కువ కేలరీలు తీసుకుంటున్నది ఎవరు?

సి. అందుకు కారణం ఏంటి?

డి. ఈ గ్రాఫ్ ఆధారంగా నీవు ఏ అభిప్రాయానికి వచ్చావు?

(or)

b) కింది పట్టికను పరిశీలించి, సమాధానలివ్వండి.

2013లో భారత్, దాని పొరుగుదేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు

| దేశం | తలసరి ఆదాయం (డాలర్లలో) | ఆయుః ప్రమాణం (సం.) | సగటున బడిలో గడిపిన సం. | పాఠశాల విద్యలో ఉండే సం. | ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారత్ | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్థాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

1. తలసరి ఆదాయం ఎక్కువగా ఉండి మానవాభివృద్ధి సూచీలో మెరుగ్గా గల దేశం ఏది?

2. సగటున బడిలో గడిపిన సం., పాఠశాల విద్యలో ఉండే సం. మధ్య వ్యత్యాసం తక్కువగా ఉన్న దేశం ఏది?

3. ఆయుఃప్రమాణం తక్కువగా ఉన్న దేశాలు ఏవి?

4. మానవాభివృద్ధి సూచీలో నేపాల్ చివరగా ఉండటానికి గల కారణాలు ఊహించండి.

17) పటనైపుణ్యాలు 1×4=4

ఎ. తెలంగాణ పటం గీసి, జిల్లాలను వివిధ రంగులతో నింపండి.

(లేదా)

బి. భారతదేశ పటం గీసి కింది వాటిని గుర్తించండి.

1. హిమాలయాలు

2. హిందూ మహాసముద్రం

3. దక్కన్ పీఠభూమి

4. థార్ ఎడారి

www.sakshieducation.com

## విభాగం – IV 10 × 1/2 = 5

18) ఒక చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో ఉన్న జనాభా ...............

ఎ. జనాభా సమతుల్యత బి. జనసాంద్రత

సి. జనాభా పెరుగుదల డి. జనాభా తగ్గుదల

19) ఉత్తరాఖండ్‌లో ప్రారంభమైన చిప్కో ఉద్యమ లక్ష్యం?

ఎ. అటవీ సంరక్షణ బి. భూసంరక్షణ

సి. నదీ సంరక్షణ డి. వ్యవసాయాభివృద్ధి

20) దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం వస్తు సేవల విలువ?

ఎ. జీడీపీ బి. ఎన్‌డీపీ సి. జీఎన్‌పీ డి. ఎన్ఎన్‌పీ

21) మద్దతు ధర అనేది?

ఎ. వినియోగదారులు చెల్లించే ధర

బి. రైతులు ఎరువుల కొనుగోలుకు చెల్లించే ధర

సి. ప్రభుత్వం రైతుల ఉత్పత్తుల కొనుగోలుకు చెల్లించే ధర

డి. టోకు వ్యాపారస్తులు, దళారులు రైతుల ఉత్పత్తులకు చెల్లించే ధర

22) ప్రకృతి ప్రధాన పాత్ర వహించే రంగం ఏది?

ఎ. పరిశ్రమలు బి. సేవలు సి. వ్యవసాయం డి. ఎ, బి

23) నివాస ప్రాంతాలుగా ఆకర్షింపబడటానికి ఈ కింది అంశాల్లో లేదా సిద్ధాంతాల్లో లేనిది ఏది?

ఎ. ప్రదేశం బి. పరిస్థితి సి. ఆ ప్రదేశ చరిత్ర డి. అడవుల ఉనికి

24) 'జాతీయ ఆహార భద్రతా చట్టం'ను భారత ప్రభుత్వం ఎప్పుడు రూపొందించింది?

ఎ. 2013 బి. 2014 సి. 2005 డి. 2009

25) భారతదేశాన్ని రెండుగా విభజించే రేఖ ఏది?

ఎ. కర్కట రేఖ బి. మకర రేఖ సి. భూమధ్య రేఖ డి. ఆర్కిటిక్ వలయం

26) థార్ ఎడారిలో ప్రవహించు ఒకే ఒక నది ఏది?

ఎ. మహి బి. లూనీ సి. సబర్మతి డి. చంబల్

27) 2011 జనాభా గణాంకాల ప్రకారం భారతదేశ అక్షరాస్యత శాతం ఎంత?

ఎ. 74.07 శాతం బి. 73 శాతం సి. 75 శాతం డి. 80 శాతం

www.sakshieducation.com